# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 24 డిసెంబరు, 2025 | పేజీలు : 08


## పారిశుద్ధ్య సిబ్బందికి బాసట




వివరాలు మెయిన్‌లో...

### ఇంటర్‌లో మెరుగైన ఫలితాల సాధనకు

## అధికారులు కృషి చేయాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మెరుగైను ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్‌హాల్ ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్స్, సిబ్బందితో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియన్ పరీక్ష ఫలితాలతో ఆయా కళాశాల విరగా గత ఏడాది, ఈఏడాది ఇప్పటివరకు జరిగిన పరీక్ష ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గుర్చి ప్రిన్సిపల్స్‌తో ఆరా తీశారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై ఎక్కువ ఏకగ్రత పెట్టాలన్నారు. కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలన్నారు. జనవరి,ఫిబ్రవరి నెలల్లో బోర్డు పరీక్షలు పూర్తయ్యేవరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి, పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలని, ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధిస్తే, వచ్చే ఏడాది ఎక్కువ మొత్తంలో కళాశాలల్లో అడ్మిషన్లు వస్తాయన్నారు. అది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్రణాళికబద్ధంగా పనిచేయాలన్నారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులు మీ యొక్క ధర్మం సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలను చేరుకునేలా తయారు చేయాలన్నారు. అలాగే జిల్లాలో పలు జూనియర్ కళాశాలల్లో మేజర్, మైనర్, రిపేర్లు, జనవరి 15లోపు పూర్తి చేయాలన్నారు. కళాశాలకు కావాల్సిన మౌళిక వసతులు కల్పించటం ప్రాధాన్యత ప్రకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్‌రెడ్డి, ఆయా కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ‘చర్చి’ల అభివృద్ధికి నిధులు



**మేయర్ సుధారాణి, అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్**

**ప్రజాపక్షం/హనుమకొండ :** సర్వ మానవాళికి యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చర్చిల సుందరీకరణ పనులపై సంబంధిత అధికారులు, క్రైస్తవ సంఘాల పెద్దలు, పాస్టర్లతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో చర్చించారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పేద క్రైస్తవులకు క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేసేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు నియోజకవర్గాలకు గాను వేడుకల కోసం ఒక్కొ నియోజకవర్గానికి రెండు లక్షల చొప్పున 4 లక్షల రూపాయలను, ఒక్కో నియోజకవర్గ పరిధిలోని 50 చర్చిల అలంకరణకు 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వైవి.గణేష్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్రిస్మస్ విందు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవాలని తెలిపారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి గౌస్ హైదర్, హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్ , తహశీల్దారు రవీందర్ రెడ్డి, పాస్టర్స్ టిసిఎఫ్ అధ్యక్షులు బిషప్ జాన్ మార్కండేయ ఉన్నారు.

## ‘మీ డబ్బు—మీ హక్కు’కు అపూర్వ స్పందన



**ప్రజాపక్షం / వరంగల్ :** జాతీయ, ప్రాంతీయ బ్యాంకులలో పదేళ్లకు పైబడిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు వారి వారసులకు అప్పగించేందుకు జిల్లా లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ముత్యాల గణన్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి గంట కమలాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో క్లెయిమ్ కానీ డిపాజిట్ లను నిబంధనల ప్రకారం కావాల్సిన ధ్రువపత్రాలు సమర్పించి తీసుకోవాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా కేవైసీ, ఈకేవైసీ చేయించు కోవాలన్నారు. నిరంతరంగా జరిగే ఈ ప్రక్రియను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య కుమార్, నాబార్డ్ డి.ఎం తంగ రవి, ఎస్ ఎల్ బి సి రిప్రజెంటెటివ్ పి. ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎక్కడికైనా వెళ్తా..

**చెక్ పవర్ ఉండే వ్యక్తి ఒకే ఒక్కడు సర్పంచ్**

**మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్**



**ప్రజాపక్షం/కమలాపూర్:** మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేని చెక్ పవర్ కేవలం గ్రామ పంచాయతీలలో గెలిచిన సర్పంచ్ కే ఉంటుందని మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ కమ్యూనిటి హాల్ లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఈటల రాజేందర్ గెలుపొందినప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ... 25 ఏళ్ళ చరిత్రలో ఎన్నడు ఎన్నికలు వచ్చిన ఓడిపోతాం అని అనే చరిత్ర హుజురాబాద్ నియోజకవర్గంలో లేకుండేదని గుర్తుచేశారు. సర్పంచులు, వార్డు మెంబర్లు, జడ్పిటిసి, ఎంపిటిసిలు అందరూ మనవాళ్ళే గెలిచేదని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా స్థానిక ఎన్నికలలో పంచాయతీ లేని నియోజకవర్గం కేవలం హుజురాబాద్ మాత్రమేనని అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో పార్టీ జెండాలు ఉండవని అన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌లను, వార్డు మెంబర్లను ఎన్నుకున్న హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఈటల రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గెలిచిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజలు, నాయకుల రుణం తీర్చుకునే బాధ్యత తన పై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైతే సిఎం వద్దకైనా వెళ్ళి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజాప్రతినిధులకు హామీ ఆయన ఇచ్చారు. గెలిచినా, ఓడినా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకులకు భవిష్యత్తులో గుర్తింపు ఉంటుందని తెలిపారు. డబ్బులతో గెలుస్తానని అనుకోవడం తప్పని నాయకులకు సూచించారు. డబ్బులు ఇచ్చి పార్టీలోకి గెలుపొందిన నాయకులను తీసుకెళ్ళడం ఇతర పార్టీలకు సాధ్యమవుతుంది కావచ్చు కానీ, డబ్బులు ఇస్తే మీ పార్టీలోకి వస్తామని కొంతమంది గెలుపొందిన నాయకులు అనుకోవడం తప్పని, తమపై నమ్మకం, ప్రేమతో పార్టీలోకి రావాలని అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పోటి చేసే తమ నాయకుల కోసం మళ్ళీ వచ్చి గెలిపించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, నియోజకవర్గంసర్పంచ్,ఉప సర్పంచ్ హాజరయ్యారు.

# నారాయణలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** నారాయణ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా, ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వి. అలేఖ్య మార్గదర్శకత్వంలో అన్ని విభాగాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పూర్తి మద్దతు ఇచ్చారు. ముఖ్య అతిథిగా డీజీఎం రిజ్వానా ఇమ్రాన్ హాజరై, గణితం విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషించే అంశమని, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో గణితాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన గణిత రంగోళీలు, విభిన్న గణిత కార్యకలాపాలు, ఆలోచనాత్మక పజిల్స్ ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. వీటి ద్వారా విద్యార్థులు గణితాన్ని భయపడాల్సిన అంశంగా కాకుండా, ఆనందంగా నేర్చుకునే అంశంగా పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు ప్రాజెక్ట్‌లను, మోడల్స్‌ను, చార్ట్స్‌ను ఉపయోగించి గణితాన్ని వివరిస్తూ తన ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమం ముగింపులో గణిత విభాగానికి చెందిన అన్ని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని ముఖ్య అతిథి ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో జోనల్



కోఆర్డినేటర్లు సాయి కృష్ణ, శ్యామల , అకాడెమిక్ డీన్ రాజశేఖర్ , వైస్ ప్రిన్సిపాల్ అనుష , ఏఓ ఆదిల్, పాల్గొన్నారు.అన్ని ఉపాధ్యాయుల సమన్వయంతో, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. అభివృద్ధి చేయడంలో కీలకంగా నిలిచింది.

## ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ వితరణ

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం తీగలవేణి బెడ్ వేస్ట్ లిమిటెడ్ 1.60.000 విలువైన 20 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ ఎలక్ట్రికల్ గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం అందజేశారు.ఈవిషయాన్ని తీగలవేణి బెడ్ వేస్ట్ లిమిటెడ్ జిఎం మూలా వినయ్‌అథర్‌రెడ్డి వెల్లడించారు.ఈసందర్భంగా బెడ్ వేస్ట్ లిమిటెడ్ జిఎం మూల వినయ్‌అథర్‌రెడ్డి హెచ్ ఆర్ రామకృష్ణ అకౌంట్స్ మేనేజర్ మల్లయ్య యాజమాన్యాన్ని మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర నవత ఆరోగ్య సిబ్బది పాల్గోన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాల రైతులను ఆహ్వానించి అన్నదాత ఔనత్యాన్ని చాటి చెపుతూ రైతుల పట్ల సమాజంలో గౌరవాన్ని నింపేలా తైదులను శాలువాలతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే విధానం,ఎదుర్కొనే సమస్యలు,రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం,గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను ఆకట్లుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులే అన్నదాతలుగా మారి పంట వ్యవసాయం చేసే విధానంతోపాటు వారు పంటలను విక్రయించేదాకా పడే కష్టాలనువిద్యర్థులు ప్రత్యేక ప్రదర్శన చేపట్టారు.అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్ పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక వ్యవసాయ పద్దతులు వ్యవసాయంలో అవలంభించే సాంకేతికతను వివరిస్తూ ప్రదర్శించారు.రైతుల జీవితాన్ని పండించిన పంటల మహత్యాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ రైతులు దేశానిక వెన్నెముక అని అన్నం పెట్టే రైతన్నలను గౌరవించి ప్రొత్సహించేందుకే రైతులను సన్మానించడం జరిగిందని అన్నారు. జనార్ధన్,రాజు,చెంద్రయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం జాంబవ దళిత హెల్పర్ సోసైటి సంఘ వ్యవస్థాపకుడు కత్తి స్వామి గూడూరు గ్రాపంచాయతీ పరిదిలోని ఎస్సికాలనీ చెందిన గోడ యాకయ్య ఇటీవల ఆనారోగ్యంతో నిశ్చయంగా విషయం తెలుసుకొని వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాం అందజేశారు. అన్ని విధాలుగా వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.కందికట్ల బిక్షపతి తుల్లా కృష్ణ హెచ్ శివ బోడ సాంబయ్య ప్రవీణ్ పాల్గోన్నారు.

# క్రైస్తవం అంటే బతుకు మార్గాన్ని నిర్ధేశించే జీవన విధానం

## మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** క్రైస్తవం అంటే బతుకు మార్గాన్ని నిర్దేశించే జీవన విధానం అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కేఆర్ గార్డెన్‌లో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, పాస్టర్లతో కలిసి కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించాలనే ఆలోచనలతో అన్ని మతాల పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు విందు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తెలంగాణలోనే ఇదొక చక్కటి సాంప్రదాయమని బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండు ఈ మూడు పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి ఆయా మతాలను గౌరవించడం, ప్రభుత్వమే అధికారికంగా పండుగలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ సాంప్రదాయం మత సామర్యాన్ని కాపాడటానికి, మతాల మధ్యన విద్వేషాలను తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుందన్నారు. కొన్ని పండుగలు



కొన్ని ప్రాంతాలకు, దేశాలకే పరిమితం అవుతాయని కాని క్రిస్మస్ పండుగ మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో చాలా గొప్పగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. క్రైస్తవం అంటే మతం కంటే ఎక్కువ అని అది జీవన విధానాన్ని నేర్పే ఒక మార్గమన్నారు. ఏసు ప్రేమను పంచండి.. శాంతిని నెలకొల్పాలనే సందేశం ఇచ్చారని దానిని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ప్రేమను పంచే ప్రయత్నం చేయాలి. దయా గుణాన్ని కలిగి ఉండాలి. తప్పులు చేసిన వాళ్లను క్షమించే గుణం ఉండాలి. పది మందికి సాయపడే ఓర్పు, నేర్పు ఉండాలన్నారు. పాస్టర్స్ ప్రార్థనా మందిరానికి వచ్చే తల్లిదండ్రులతో ఎన్ని కష్టాలున్నా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పిల్లలను బాగా చదివించే విధంగా సందేశం ఇవ్వాలని తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడానికి విద్య ఒక్కటే మార్గమన్నారు. విద్య ద్వారా మంచి గుర్తింపు, ఉపాధి దొరుకుతుందన్నారు. పిల్లలు, యువకులు మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండే విధంగా పాస్టర్లు చూడాలని కోరారు. పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్మాణం కోసం పాటుపడుతున్న మైదాన్ జోగేశ్వర్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్న మడూర్ గ్రామ పంచాయితీలలో కొన్ని నెలలుగా చెత్త సేకరణ నత్తనడకన సాగుతుండగా, గ్రామ పంచాయితిలలో పూర్తిగా నిలిచిపోయింది. కనీసం ట్రాక్టర్ల మరమ్మత్తులు చేయించలేని పరిస్థితులు నెలకొనడంతో గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు అస్తవ్యస్తంగా మారింది.

# విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/కొల్చారం:** విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగుపర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తహసీల్దార్‌ను కలిసిన నీరుకుల్ల సర్పంచ్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామ సర్పంచ్ తడక నీరజా శ్రీనివాస్ ఆత్మకూర్ తహసిల్దార్ న మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రోజున ఆత్మకూరు తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డిని కలిసి శాలువా, బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజా పాలన కుల మతాలకు అతీతంగా ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆదర్శప్రాయంగా చేయాలని సూచించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**కేసముద్రం/ప్రజాపక్షం:** కేసముద్రం మండలం బోడమంచ్య తండా గ్రామ పరిధిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బోడమంచ్యతండాకు చెందిన భూక్య వీరన్న(45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మంగళవారం ఉదయం మృతదేహాన్ని చూసిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతికిరణ్‌లు ఘటనాస్థలిని సందర్శించారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలపై పదునైన ఆయుధంతో కొట్టినట్లుగా ఉందని, ఘటనా స్థలంలో మృతుడి ద్విచక్ర వాహనం టిఎస్03ఇసి4349 వీరన్న మృతదేహం వద్ద వదిలి వెళ్లారు. మృతుడి తల్లి భూక్య రంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రాష్ట్రంలోని ఉత్తమ గ్రామ పంచాయితిగా గ్రామాన్ని తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తిడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోపు సోమయ్య గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ప్రజలను, గ్రామాన్ని అబివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్‌గా ఎన్నుకున్న గోపి సోమయ్య సేవలను ప్రజలు మరింత వినియోగించుకోవాలన్నారు. ఆయన తన ప్రతి నెలా గౌరవ వేతనాన్ని పాఠశాలకే ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సదానందం, ఉప సర్పంచ్ మనోహర్, పీఆర్టీయూ ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కులకు చెక్ పెట్టిన పెద్ది

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల గ్రామ సర్పంచ్‌గా పెద్ది కృష్ణమూర్తిగౌడ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయగా తొలిరోజే ఆయన దేవరుప్పుల గ్రామ పరిధిలో ఉన్న వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు చెక్ పెట్టారు. దేవరుప్పులలోని దాదాసాహెబ్ కాలనీలో ఉన్న వాగు నుండి కొందరు అక్రమార్కులు ఇసుకను ట్రాక్టర్లలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇతర మండలాలలకు ఇసుకను తరలించి వేలల్లో దండుకుంటున్నారు. అలాంటి వారికి చెక్ పెట్టేందుకు ట్రాక్టర్లు వాగుల్లోకి వెళ్లే దారిలో జేసీబీతో కందకాన్ని తవ్వించారు. వారి వెంట వార్డు సభ్యులు, యూత్ నాయకులున్నారు.

## గెలిచిన వెంటనే గ్రామాభివృద్ధిపై చర్యలు చేపట్టిన సర్పంచ్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పెద్ద తండాలో నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాధ కోక్య నాయక్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట మేరకు క్రీడా ప్రాంగణం, ధాన్యం కొనుగోలు కేంద్రానికి 25 గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. ఆ స్థలాన్ని మంగళవారం జేసీబీ సహాయంలో చదును చేయించారు. తండాలో రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ, నీటి సమస్యను వారి దృష్టికి రాగా గ్రామ పంచాయితి సిబ్బంది సాయంతో తొలగించారు.

# సర్పంచ్‌లను సన్మానించిన సర్వాయి పాపన్న సంఘం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గ్రామ పంచాయతీలో నూతన సర్పంచులు గా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ జిల్లా సర్పంచ్ లను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ పరపతి సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పబ్బు సతీష్ గౌడ్ ను సన్మానించారు. అలాగే బావుపేట సర్పంచ్ గా బత్తిని రవీందర్ గౌడ్, జయగిరి సర్పంచ్ గా తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ పరపతి సంఘం అధ్యక్షులు అంబాల సూర్యనారాయణ గౌడ్ , కోశాధికారి గట్టు సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్లు బత్తిని రమేష్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, సభ్యులు పెరుమాండ్ల వెంకట్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం



నెక్కొండ మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన పెండ్లి రవీందర్‌తో పాటు గ్రామ వార్డు సభ్యుడు బానోత్ రవిలను మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ముఖ్యంగా దొంతి మాధవరెడ్డి నాయకత్వంపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ విషయం సాధ్యమయ్యేలా చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రతి కార్యకర్తకు, ప్రజా ప్రతినిధులకు ఎల్లప్పుడూ మండల కాంగ్రెస్ పార్టీతో పాటు శాసనసభ్యుల సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సాయిరెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# సంస్కరణల దార్శనికుడు పివి నర్సింహారావు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా మంగళవారం హనుమకొండలోని పీవీ నర్సింహారావు విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక సంస్కరణల బాట పట్టించిన దార్శనిక నాయకుడు పీవీ నర్సింహారావు అని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి ఆయన అని పేర్కొన్నారు. బహుభాషా పండితుడిగా, సంస్కృతిపై గాఢమైన పట్టు కలిగిన నాయకుడిగా, పరిపాలనలో దీర్ఘదృష్టితో నిర్ణయాలు తీసుకున్న వ్యక్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. యువత పీవీ నర్సింహారావు జీవితం నుంచి క్రమశిక్షణ, సహనం, దేశభక్తిని నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ. వి శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని పీవీ నర్సింహారావుకు నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావుదేశానికి మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహా రావు అందించిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు అన్నారు.

# వెంకట్‌నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి

## సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల పరిధిలోని పసర అభ్యుదయ కాలనీకి చెందిన శ్రీ రామోజు వెంకటనారాయణ మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది ఆ కుటుంబాన్ని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వెంకట్ నారాయణ మృతి బాధాకరమని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి అన్నారు ఆయన ప్రజలతో కడివిడిగా ఉండేవాడని తెలిపారు కళాకారుడిగా తపల హార్మోనియం వాయించేవాడని తెలిపారు అత్యంత పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ ఆ కుటుంబానికి ఎల్లావేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తు మ్మల వెంకటరెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు మండల కమిటీ సభ్యులు ముమ్మడి ఉపేంద్ర చారి అంజద్ పాష పురుషోత్తం రెడ్డి జిట్టబోయన రమేష్ బ్రహ్మం సత్యనారాయణ శ్రీను పాల్గొన్నారు.

# వందన పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని వందన పాఠశాల యందు డిసెంబర్ 23 మంగళవారం రోజున రైతు దినోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులతో రైతు మనుగడ ఉట్టిపడేలా రైతుల విలువ అర్థమయ్యేలా నృత్యాలు నాటికలు చేపించినారు అనంతరం ప్రధానోపాధ్యాయుడు డి సంతోష్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముకని రైతు పండించిన పంటనే ఆహారంగా తీసు కుంటున్నామని అలాంటి గొప్ప రైతులను తలుచుకుంటూ రైతు దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఉపాధ్యాయలు ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే

## సిపిఐ శతజయంతి ఉత్సవాలకు సిద్ధమవుతున్న కేసముద్రం.



**కేసముద్రం/ప్రజాపక్షం :** ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని అమీనాపురం గ్రామంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ గద్దెకు రంగులు అద్దిన అనంతరం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉందని, కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఉండదనే ఉద్దేశ్యంతోనే మోదీ ప్రభుత్వం పోరాట ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ, ఆర్థిక, రాజకీయ అరాచకాలకు కేంద్ర సర్కారు పాల్పడుతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కొనసాగితే భవిష్యత్తులో కార్మిక, రైతు, యువజన వ్యతిరేక చర్యలు ఉధృతం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేమే నిజమైన దేశభక్తులమని చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడమే దేశభక్తా.. అని ప్రశ్నించారు. భారత స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి, విద్య, ఉద్యోగ, ఉపాధి, గృహ సమస్యలపై వీరోచిత పోరాటం చేసిందని ఫలితంగా అనేక చట్టాలు, హక్కులు సాధించిందని, అందుకే కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకున్న 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఐపిఎల్ క్రికెట్ టెక్నికల్ వింగ్‌లో మెరిసిన మహబూబాబాద్ వాసి సంకెపల్లి సాయినాథ్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణానికి చెందిన సంకెపల్లి సాయి నాథ్ రెడ్డి ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో రాజస్థాన్ రాయల్ టీం సూపర్ సెలెక్టర్ హాకథాన్ లో విజేతగా భారతదేశం స్థాయిలో 8 వేల మంది పోటీ పడగ ముంబై లో జరిగిన స్క్రీనింగ్ లో 16 మంది అందులో నుండి తరువాత దశ లో 8మంది ఆ తరువాత దశ లో 3ముగ్గురు సెలెక్ట్ అయ్యారు. ఆ ముగ్గురిలో ఒకడిగా మన తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సాయినాథ్ రెడ్డి ఉండటం విశేషం. వీరు యుఏఇ లోని అబుదాబి లో జరిగిన ఐపిఎల్ ఆక్షన్ లో రాజస్థాన్ రాయల్స్ టీమ్ కోచ్ సంగక్కర గారికి మరియు డైరెక్టర్ ఆఫ్ స్రాటజీ జైల్స్ గారికి క్రీడాకారులకు సంబంధించిన మరియు ఇతర వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వారికి తగిన ఫీడ్బ్యాక్ ను ఈ సందర్భంగా ఇచ్చారు. సాయి నాథ్ రెడ్డి మహ బూబాబాద్ పట్టణము కు చెందిన ప్రముఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ప్రైవేట్ )ప్రముఖ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సంకెపల్లి శ్రీనివాస రెడ్డి కీర్త నా రెడ్డి దంపతుల ప్రథమ కుమారుడు, ప్రస్తుతము సాయినాథ్ రెడ్డి బెంగుళూరు లో డేటా సైంటిస్ట్ గా ఉద్యోగము చేస్తున్నాడు. మెతుకు కుమార్, మహబూబాబాద్ ప్రాంత క్రికెట్ క్రీడాకారులు క్రీడాభిమానులు హ ర్షం ప్రకటించారు అభినందనలు తెలిపారు. ఇతర అనేక సంస్థ ల ప్రతినిధులు సాయి నాథ్ రెడ్డి కి అభినందనలు తెలుపుతూ మానుకోట వాసికి ఐపీఎల్ లోనే ఒక ప్రధానమైన రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీకి టెక్నికల్ వింగ్లో ఈ రకమైన తోడ్పాటు అందించడం ఇంత అరుదైన స్థానము లభించటము పట్ల సంతోషము వ్యక్తము చేశారు.




# నాడు భర్త.. నేడు భార్య సర్పంచ్

**ప్రజాపక్షం/పరకాల :** ఒకసారి ముద్దు.. రెండోసారి వద్దు అన్నట్టుగా ఆలోచించే ప్రజలు రెండవసారి ఒకే ఇంటిలోనే వ్యక్తిని సర్పంచ్ గా గెలిపించిన ఉదంతం నడికుడ మండలంలోని రామకృష్ణ పురం గ్రామంలో జరిగింది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నడి కూడా మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో పెండ్లి లక్ష్మి ని గ్రామస్తులు సర్పంచ్ గా 81 మెజారిటీతో గెలిపించారు.గతంలో ఇదే గ్రామానికి పెండ్లి లక్ష్మీ భర్త రాజు సర్పంచ్ గా గెలుపొందారు. వరుసగా రెండు పర్యాయాలు భార్యాభర్తలను సర్పంచ్ గా చేసిన రామకృష్ణ పురం ప్రజలకు పెండ్లి లక్ష్మి రాజులు అభివృద్ధి రూపంలో వారి రుణం తీర్చుకుంటామన్నారు. 2018 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పెండ్లి రాజు సర్పంచ్ గా గెలిపొందారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో పంచాయతీ నిధులతో అభివృద్ధికి తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని పెండ్లి లక్ష్మి తెలిపారు.

# న్యాయం చేయమంటే అక్రమ కేసులు పెడతారా

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** నాడు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఇంటి మీద పనిచేస్తున్న కార్మికుడు భూముల వీరన్న మరియు రాజస్థాన్ వలస కార్మికుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మరణించగా సాయం చేయమని నాడు మాజీ ఎమ్మెల్యే ఇంటి ముందు ఆందోళన చేస్తే మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య ఉద్యమకారులపై అక్రమంగా కేసులు పెట్టించాడని అన్నారు. పోరాట ఫలితంగా కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అక్రమంగా పెట్టిన కేసులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలన్నారు. కోర్టుకు హాజరైన వారిలో పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, తండ సందీప్, కొత్త హేమంత్, మంద శంకర్, తండా పెద్దులు, రాందాస్, బిక్షపతి, చంద్రమౌళి హాజరైనారు

# మానుకోటలో పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలభిషేకం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధికి ఏపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ( టిటిడి ) ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యాల కోసం 35.19 కోట్ల వ్యయం తో 2000 మందికి సరిపడే దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల సత్రం నిర్మాణానికి టీటీడీ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో హనుమంతుని గడ్డ లో ఉన్న ఆంజనేయ స్వామి గుడి లో ప్రత్యేక పూజలు చేసి పవన్ కళ్యాణ్ ఫోటో కి పాలభిషేకం చేసిన జనసేన పార్టీ జిల్లా నాయకులు దాసరి రావిష్, మెరుగు చక్రపాణి, వేర్పుల అనిల్, మేకల గోపాల్, తగరం వివేక్, మోదుగు రవి, బద్రి, నీరజ్, సందీప్, విషు తదితరులు.

# కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం గోవిందరావుపేట

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం 2025 అమలు తీరును పరిశీలించడానికి సెంట్రల్ మరియు స్టేట్ బృందం గోవిందరావుపేట గ్రామంలో ఇంటింటి సందర్శన గావించి వ్యాధిగ్రస్తులకు గుర్తింపు కార్యక్రమం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆరోగ్య కేంద్రం ప్రణాళికలను రోజువారి రిపోర్టులను పరిశీలించినారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం అబ్జర్వర్ డాక్టర్ జయంత్ లెప్రో ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కమలేవ్వర్ రావు స్టేట్ బృందం వెంకటేశ్వర చారి సకల రెడ్డి శ్రీనివాస్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ డిపి ఏమో సంజీవరావు డెమో సంపత్ సూపర్వైజర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నిడిగొండ సాయమ్మ నరసింహులు దంపతుల కుమారుడు నిడిగొండ శ్రీకాంత్ శ్రీశివ సీతారామాంజనేయస్వామి దేవాలయానికి రూ.1లక్ష నూట పదహార్లు విరాళం అందజేశారు. సిద్దయ్య, మల్లారెడ్డి, సిద్దేశ్వర్, ఇంద్రారెడ్డి, కనకయ్య, రవీందర్‌రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, యాదగిరి, రాములు, ఆంజనేయులు, రాములు, కనకయ్య, రమేష్, నరసయ్య, కనకయ్య, యాదగిరి, రవి, సాయిలు, సిద్దులు, మహేష్, కనకయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ రాణి గోవర్ధన్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన ఎస్‌కె సాజన కుమారుడు పాషా వివాహా వేడుకకు సర్పంచ్ పెసరు రాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఖానాపూర్ మండల ప్రచార కార్యదర్శి పసునూరి, పులి వెంకన్న, బుధరావు పేట గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్‌కె ఖాదర్ పాషా, 12వ వార్డు సభ్యులు ఎస్‌కె రఫియా బేగం యాకూబ్, మాజీ వార్డు సభ్యులు, ఎస్‌కె చాంద్ పాషా, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, కమ్మం జానీ, రంజాన్, యూత్ నాయకులు పాషా, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ బాటలో మనుబోతుల గడ్డ

**ప్రజాపక్షం/ఖానాపూర్:** బెల్టుషాపుల నియంత్రణ ఖానాపురం మండలంలో మనుబోతుల గడ్డ గ్రామం సామాజిక మార్పునకు నాంది పలుకుతోంది. ఒకప్పుడు ఏడు బెల్టుషాపులతో ఇబ్బంది పడిన ఈ గ్రామం, నేడు యువత, పెద్దల సమిష్టి నిర్ణయంతో వాటిని ఒకటికి తగ్గించింది. యువత భవిష్యత్తును కాపాడేందుకు గ్రామస్తులు తీసుకున్న అభినందనీయం, త్వరలోనే గ్రామాన్ని పూర్తి మద్యపాన నిషేధ గ్రామంగా తీర్చిదిద్దన్నట్లు గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు సన్మానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం నందు రైతులను ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం , ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గ్రేడ్..2 ఎస్ రాము, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతల పల్లి వీరరావు, చిల్లి సెక్షన్ అధ్యక్షులు రాజేష్, డి కరాని, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతు సోదరులు, ఇతర కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఉపాధిని దెబ్బతిస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఉపాధి హామీ పథకాన్ని

యధావిధిగా కొనసాగించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, పథకంలోని హక్కులను కాలరాసే విధానాలకు స్వస్తి పలకాలని ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందంలు డిమాండ్ చేశారు.

## 'మీ డబ్బు..మీ హక్కు'పై అవగాహన



**ప్రజాపక్షం/ములుగు:** కష్టపడి సంపాదించుకున్న ప్రతి రూపాయి విలువైనదని మీ డబ్బు...మీ హక్కు కార్యక్రమం క్రింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవ విభాగం పిలుపు మేరకు మంగళవారం ఉదయం 11గంటలకు అవగాహన సదస్సును జయప్రకాష్ గేరా, ఎస్‌బిఐ లీడ్ బ్యాంక్ జిల్లా అధికారి ప్రారంభించారు. బ్యాంక్ పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా తదితరాలను విడిపించుకొనుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జయప్రకాష్ గేరా లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా 10 సంవత్సరాలు, ఆపైనా ఎన్నో సంవత్సరాలుగా బ్యాంకులలో డిపాజిట్ చేసిన డబ్బు, మ్యూచువల్ ఫండ్స్ ఎల్ఐసి ఆఫ్ ఇండియా తదితర సంస్థలలో పెట్టుబడి పెట్టి ఇప్పటి వరకు వాటిని విడిపించకుండా క్లీన్ చేయనటువంటి ఖాతాదారులందరికి ఇదొక మంచి అవకాశంగా భావిస్తూ ఈ నెల 31 డిసెంబర్ వరకు ఆఫ్ ఇండియా ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. ఏవిఎం సుబ్బారావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వరంగల్ రూరల్ బరువ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ ఆంజనేయులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ తిరుపతి, డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బాబు, బ్రాంచ్ మేనేజర్ జీవితా బీమా సంస్థ ములుగు శాఖ, ఆర్థిక అక్షరాస్యత సంబంధించిన విఐడివిఎస్ సిబ్బంది, డిఆర్‌డిఏ మహిళా సంఘ పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆయిల్ పామ్ పంట పరిశీలన

**ప్రజాపక్షం/ములుగు:** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని వేదవ్యాస పాఠశాల విద్యార్థులు ఆయిల్ ఫామ్ పంటను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు గ్రామ పరిధిలోని ఆయిల్ ఫామ్ పంటలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పంట సాగు విధానం, నీటి వినియోగం, దిగుబడి, మార్కెటింగ్ అవకాశాలు వంటి అంశాలను రైతులు విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహన పొందే అవకాశం లభించిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ వీరమల్లు మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రాము, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.



## పేసా మహోత్సవంలో రాజన్నపేట సర్పంచ్ పోడెం నర్సింగరావు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన పేసా మహోత్సవానికి ములుగు జిల్లా నుండి కన్నాయిగూడెం మండలంలోని రాజన్నపేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పోడెం నర్సింగరావును ఆహ్వానించగా పేసా మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ నర్సింగరావు మాట్లాడుతూ పేసా మహోత్సవానికి దేశంలోని పది రాష్ట్రాల ఆదివాసీ ప్రజలు హాజరయ్యారన్నారు. ఆదివాసీ గిరిజన ప్రజల జీవన విధానాన్ని గ్రామ పంచాయతీల పాలన గ్రామ పంచాయతీల అభివృద్ధి పేసా చట్టం అమలు గిరిజన ప్రజల సంస్కృతి సాంప్రదాయ పూర్వకాలపు ఆటలు విశిష్టత గురించి సాంస్కృతిక, వంటకాల స్టాల్స్ ఏర్పాట్లు చేశారన్నారు. పది రాష్ట్రాల లోని ఐదవ షెడ్యూల్‌లో గ్రామ పంచాయతీల అభివృద్ధి గురించి పేసా సమ్మిట్‌లో వివరిస్తారని అన్నారు.




## టిఎస్‌యుటిఎఫ్ కన్నాయిగూడెం మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రెవులలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యూటిఎఫ్) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షులు పోడంచమ్మ హాజరై మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ డిఏలు విడుదల చేసి పిఆర్‌సి ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం టిఎస్‌యూటిఎఫ్ కన్నాయిగూడెం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా ర్యాకల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వంగ పాపయ్య, ఉపాధ్యక్షులుగా ఈసం విజయ్, కాటయ



మున, కోశాధికారి పి శివరామకృష్ణ, కార్యదర్శులుగా వై అనిత, జె ప్రజ్ఞ, ఎం వీరస్వామి, అశోక్‌లు ఎన్నికయ్యారు.

## ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని కల్వరి చర్చిలో జిల్లా మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని అన్నారు. చర్చిల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని మతాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాన దృష్టితో చూస్తుందన్నారు. ప్రభుత్వం పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంచార్జి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎ.కుమార స్వామి, డిడబ్ల్యుఓ మల్లేశ్వరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, అప్పం కిషన్ బుర్ర కొమురయ్య, పాస్టర్లు రాజవీరు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## బెగ్లూర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలంలోని బెగ్లూర్,ఏన్కపెల్లి గ్రామాలలోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరంలో పాస్టర్ జోసఫ్,ప్రకాష్,సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు,3 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పాస్టర్ సాంసన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి శాంతి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానందం,కాంగ్రేస సీనియర్ నాయకుడు కట్కం అశోక్,న్కపెల్లి సర్పచ్ పర్శబోయిన నిర్మల, లచ్చయ్య యాదవ్,వార్డు సభ్యులు, నాయకులు బుర్రి శివ రాజ్,చిప్ప జయంత్,సాంబయ్య,బాసాని వెంకటేశ్వర్లు, లూకా,ఐజాక్,సంఘ పెద్దలు,సభ్యులు,వివిధ ప్రాంతాల నుండి హాజరైన ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు.

## గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో క్రీస్మస్ వేడుకలు మానుకోట జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మానుకోట జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్ మాట్లాడుతూ నిన్ను వలెనీ పోరుగు వారిని ప్రేమించాలి అనే ఒకే నినాదంతో జీసస్ క్రైస్ట్ అనేకులకు ఆదర్శప్రాయంగా మారారని అన్నారు.ఆయన చూపించిన సేవ గుణం ఈరోజు అనేక చోట్ల వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాలు ఏర్పాటు చేసి పేదవారికి సేవ చేస్తున్నారని తెలిపారు.ఆయన జన్మదినం పురిస్కరించుకోని ఈరోజు గూడూరు మండలం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది హెడ్‌సిస్టర్ మంజులరాణి బేబి సునిత ఇందిరా సుజయ వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న మోడీ సర్కారు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

కోరబోయిన కుమారస్వామి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** దేశావ్యాప్తంగా కొట్లాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు గ్రామీణ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్‌లు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం నర్సంపేట కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకున్నదన్నారు. కేంద్రం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించుకోవడం, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం అందులో భాగమేనని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను లాక్కున్న మోడీ సర్కారు మళ్లీ భారం మోపడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పనిముట్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని ముసాయిదా బిల్లులో పేర్కొనడం దుర్మార్గమని విమర్శించారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలనే డిమాండ్‌ను పట్టించుకోకుండా ఉన్న కూలీల సంఖ్యను తగ్గిస్తున్నదని ఎత్తిచూపారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని విబిజి రామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలని, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ కూలి రూ.600గా నిర్ణయించాలని సూచించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్, ఎస్కె అన్వర్, పెండ్యాల సారయ్య, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, లక్క రాజు, జినుకల సుదర్శన్, యాకలక్ష్మి , ఉదయగిరి సరిత, దాసరి నరేశ్, వేములపల్లి సుధాకర్, ఎల్లయ్య, నర్సింహరాములు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భూక్యా శ్రీదేవి సమ్మయ్యను సన్మానించిన ఎంపి బలరాంనాయక్

ప్రజాపక్షం/రాయపర్తిః మండలంలోని బాలు నాయక్ తండా గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన భూక్యా శ్రీదేవి సమ్మయ్య దంపతులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బల రాం నాయక్ మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్ల మెంట్ సభ్యుడు బలరాంనాయక్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మొరిపిరాల సర్పంచ్ నాగరాజు

ప్రజాపక్షం/రాయపర్తిః మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ పెద్దగోని నాగరాజు మంగళవారం ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో స్వతంత్రంగా గెలుపొందిన నాయకులు కాంగ్రెస్ కుటుంబంలో చేరడం సంతోషకరమని తెలిపారు. నాగరాజు చేరికతో మొరిపిరాల గ్రామంతో పాటు రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మీ డబ్బు మీ హక్కుకు మంచి స్పందన



ప్రజాపక్షం / వరంగల్ : జాతీయ, ప్రాంతీయ బ్యాంకులలో పదేళ్లకు పైబడిన అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు వారి వారసులకు అప్పగించేందుకు జిల్లా లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ముత్యాల గణన్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి గంట కమలాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో క్లెయిమ్ కానీ డిపాజిట్ లను నిబంధనల ప్రకారం కావాల్సిన ధ్రువపత్రాలు సమర్పించి తీసు కోవా లని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తప్పని సరిగా కేవైసీ, ఈకేవైసీ చేయించు కోవాలన్నారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, కావున ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భాగంగా మొ త్తం సుమారు 50 మంది నామినీలకు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన బ్యాంకుల అంగీకార పత్రాల మొత్తాన్నీ సమర్పించడం జరి గిందన్నారు. నిరంతరంగా జరిగే ఈ ప్రక్రియను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలి రాజు అన్నారు.

### పర్వతాల మల్లికార్జున స్వామి సన్నిధిలో

# నూతన సర్పంచ్‌ల సన్మానం



ప్రజాపక్షం/సంగెం : మండలంలోని ఆశాలపల్లి శివారులోని పర్వతాల మల్లికార్జున స్వామి దేవాలయం మంగళవారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడకండ్ల శ్రీనివాసచార్యులు, శ్రీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, నవరస పంచామృత అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేష పుష్పాలంకరణతో అలంకరించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సన్మాన గ్రహీతలు వీరే..ఆలయ చైర్మన్ కూచన సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన ప్రజా ప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. ఆశాలపల్లి సర్పంచ్ కొంగర మల్లమ్మ, ఉపసర్పంచ్ బోలె బోయిన కవిత కిషోర్ యాదవ్, గుంటూరుపల్లి సర్పంచి కందిమల్ల శ్రీకాంత్ దంపతులు, ఉపసర్పంచ్ దండ నరేష్ దంపతులు, కోట వెంకటాపురం సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాసు, ఉపసర్పంచ్ న్యాల ఉమేష్ యాదవ్, కాపుల కనపర్తి సర్పంచ్ సధిరం చంద్రమౌళి, గవిచర్ల సర్పంచ్ బసిపాక సదయ్య, ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్ తదితరులను ఆలయ కమిటీ ఆద్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల సభ్యులతో పాటు ఆశాలపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్యాంకు మిత్ర సేవలను ప్రారంభించిన టీజీబీ బ్యాంక్ మేనేజర్



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రోజున టీజీబీవీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంక్ మిత్ర సేవలను ప్రారంభించడం జరిగింది. గతంలో నస్కల్ గ్రామంలో బ్యాంక్ మిత్ర సేవలు నిర్వహించడం జరిగింది. అందులో కొన్ని అవకతవకలు జరిగినందున మళ్లీ నూతనంగా బ్యాంకు మిత్ర సేవలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. బ్యాంకు లావాదేవీలు ఎస్ఐజి గ్రూపులు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, బ్యాంకు మిత్ర సేవలు వినియోగించే వారు వారి ఖాతాలో లక్ష రూపాయలు డిపాజిట్ ఉంచుకోవాలని అవి ఉంటేనే మా బ్యాంకు నుంచి పంపిన డబ్బు జమవుతాయని తెలిపారు. ఎస్‌హెచ్‌జి గ్రూపుల సంబంధించిన పొదుపు మరియు అప్పు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు బుక్కులో ప్రింట్ తీసుకోవాలని రసీదు పొందాలని ఒకవేళ ఇవి కనుక నమ్మి తీసుకోకపోతే మోసపోతారని తెలిపారు. గ్రామం నుండి బ్యాంకు ఐదు కిలోమీటర్ల దూరం ఉన్నందున ఈ గ్రామంలో బ్యాంకు మిత్ర సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచి నాటి అంజమ్మ లక్ష్మా గౌడ్, ఉప సర్పంచి పాదాల దేవరాజ్, ఛానల్ మేనేజర్ వెంకటేష్, బ్యాంకు మిత్ర నిర్వాహకులు పిట్ల మౌనిక, లింగం గౌడ్, దేశెట్టి లింగం, రమేష్ గౌడ్, కర్రయ్య, మల్లేశం, భాస్కర్ గౌడ్, నర్సింలు దుర్గయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన

ప్రజాపక్షం/వెంకటాపూర్ : ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలోబాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి,పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ ఒసిల సింహగర్జన వాల్ పోస్టర్ విడుదల

ప్రజాపక్షం / వేలేరు : జాతీయ స్థాయిజీవనవిధానంలో ఓసిలలో అట్టడుగు వర్గాన ఉన్నటువంటి నిరుపేదలు ఉన్నారని వారికి ఓసి కమీషన్‌ను ఏర్పాటు చేసి విద్యా,ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్‌లు కల్పించి ఓసి కమీషన్‌ను ఏర్పాటు చేయుటకొరకు చలో వరంగల్ ఓసిల సింహగర్జన భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను హనుమకొండ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు అర్జుల కిషన్‌రెడ్డి మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని రెడ్డి సంక్షేమభవన్‌లో రాష్ట్ర జెఎసి కోఆర్డినేటర్ పిన్నింటి తిరుపతి రెడ్డి అధ్యక్షతన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఓసిలలో ముప్పూటలా కూడు దొరకని నిరుపేదలు ఉన్నారు, వారికి ఇబిసి కోటాను ఏర్పాటులో బాగంగా ఎనిమిది లక్షల రూపాయల నుండి పది లక్షల రూపాయల వరకు ఆదాయ పరిమితులు ఉండేవిధంగా ఉండడమే కాకుండా ఇతరు కులస్థులకు ఏవిధంగా కమీషన్‌లు ఏర్పాటు చేశారో అధేవిధంగా ఓసిలకు కమీషన్‌ను ఏర్పాటు చేసి ఉద్యోగ నియామాకాలలో వయసు సడలింపును చేయడమే కాకుండా రెడ్డి కులస్థులకు ప్రత్యేక కమీషన్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే జనవరి 11 వరంగల్ లోని ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాల ప్రాగణంలో జరుగబోయే భారీభహిరంగ సభకు అధ్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు అనంతరం సోడశపల్లి సర్పంచ్ వెన్నం రమాదేవిసంపత్‌రెడ్డి,వేలేరు గ్రామ వార్డు మెంబర్ గంగుల రణధీర్‌రెడ్డిలను శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.కార్యక్రమంలో ఐలవోను మండల అధ్యక్షుడు హరికిషన్‌రెడ్డి,ఉపఅధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి,గౌరవఅధ్యక్షులు కారం శ్రీనివాస్‌రెడ్డి,సలహాదారులు రాజిరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,రమాదేవిసంపత్‌రెడ్డి, గంగుల రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మహిళలకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

### ఓబిసి చైర్మన్, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఓబిసి హనుమకొండ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉత్సాహవంతులైన బీసీ మహిళలకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ అవకాశాలను పొందుటకు తగిన నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఓబిసి చైర్మన్, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్ తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని మహిళలు తమ తల్లిదండ్రుల సమ్మతితో ఒక నిర్ణీత ఫార్మాట్ లో అప్లికేషన్ నింపి రాంనగర్ లో ఓబీసీ ఆఫీసుకు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు.ఓబీసీ సంస్థ నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు ముఖ్యంగా బీసీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలను విజయవంతం చేసిన మాదిరిగానే ఉచిత మహిళా కారు పైలెట్ ( డ్రైవింగ్ శిక్షణ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మండలస్థాయి గణిత టాలెంట్ టెసు

ప్రజాపక్షం / వేలేరు : గణితశాస్త్రవేత్త శ్రీశ్రీనివాస రామానుజన్ జయంతి సంధర్భంగా మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్షను మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య ఆద్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచిన కన్నారం,మల్లికుదుర్ల,పీచర గ్రామాలలోని ప్రభుత్వపాఠశాలల విధ్యర్థులు కె అభిలాష్,ఎల్ స్టీఫెన్,పి రక్షిత్‌లు ప్రధమ,ద్వితీయ,తృతీయ,స్థానాలలో నిలువగా కస్తూర్బాగాంధి పాఠశాల నుండి కె శరణ్య,వేలేరు ప్రభుత్వపాఠశాల నుండి డి అక్షయ్,ఎం దేవ్‌సింగ్‌నాయక్,గురకుల పాఠశాల నుండి కె విశాల్ లు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈకార్యక్రమంలో వేలేరు మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,టిఎంఎఫ్ మండలశాఖబాధ్యులు కె శ్రీధర్,బి దయాకర్,ఎ కవిత,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి తొలగింపు

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామశాఖ అద్యక్షుడిని తొలగించడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు తిమ్మాపూర్ గ్రామ కార్యకర్తలను అందరినీ గ్రామశాఖ అధ్యక్షులు పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడమే కాకుండా పార్టీ నియమాలు పాటించలేదన్నారు. దీంతో గ్రామశాఖ అధ్యక్షునిగా ఉన్న కోడిమల సురేష్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన స్థానంలో గ్రామానికి చెందిన దేవేందర్‌ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## కూచారం గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/మనోహరాబాద్: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లాకు చెందిన గిల్లి గౌతమి స్కూటీపై తూప్రాన్ నుండి మేడ్చల్ వైపు వెళ్తుండగా వెనకనుంచి అతివేగంగా వచ్చిన కారు స్కూటీని ఢీ కొట్టింది. దీంతో గౌతమి తలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## ఇల్లు కట్టుకోవడానికి కరెంటు స్తంభం అడ్డు

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం పరిధిలో చల్మెడ గ్రామానికి చెందిన దళితుడైన కాకి కనకయ్య కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. ఇంటి నిర్మాణం జరిగే స్థలంలో మధ్యలోనే కరెంటు స్తంభం ఉన్నందున పని నిలుపుదల జరిగింది. ఇట్టి స్తంభాన్ని తీయమని సంబంధిత గ్రామ లైన్మెన్ బాలయ్యకు అడగగా దానికి సంబంధించిన ఖర్చులు అవుతాయని తెలిపాడు. బాధితుడు కనకయ్య సంబంధిత ఏఈ దగ్గరకు వెళ్లి తన సమస్య పరిష్కారం చేయమని అడగగా తను కూడా ఇదే సమాధానం చెప్పాడని బాధితుడు ఆపోయాడు.

## నిజాంపేట సర్పంచ్ నరేందర్‌కు సన్మానం



ప్రజాపక్షం/నిజాంపేట్: బిజెపి బలపరిచిన సర్పంచి అభ్యర్థి చలిమేటి నరేందర్‌ను, ఉప సర్పంచ్ గేరి గంటి బాబు, వార్డు మెంబర్లను మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాంపేట మండలంలో బిజెపి సర్పంచులు గెలిచినందుకు వారందరినీ అభినందిస్తున్నానన్నారు. ఇదే విధంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. అందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పంజా విజయ్ కుమార్, మలగారి దుర్గయ్య, చలిమేటి శివ ప్రసాద్, జాల పోచయ్య, బట్ట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శివనగర్‌లో జ్యోతిరావ్ పూలే విగ్రహ ఏర్పాటు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల విద్యా ప్రాధాత మహాత్మ జ్యోతీరావ్ పూలే విగ్రహాన్ని శివనగర్‌లో ఏర్పాటు చేస్తున్నామని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రులు కొండా సురేఖని కలువగా వారు సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటులో తనవంతుగా అవసరమైన సహాయం చేస్తానని అన్నారు. మంత్రి కొండా సురేఖను కలిసిన వారిలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చిర్ర రాజేష్ ఖన్నా, కార్యదర్శి రేణుకుంట్ల శివ, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు నరేందర్ మృతి

ప్రజాపక్షం/భూపాలపల్లి;జయశంకర్ జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆరెల్లి నరేందర్ గౌడ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని అమీర్ పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. భూపాలపల్లికి చెందిన నరేందర్‌గౌడ్ గతంలో ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, వి6 వెలుగు దిన పత్రికల్లో పని చేసిప్రస్తుతం నినాదం పత్రికలో కొనసాగుతున్నక్రమంలో అనారోగ్యం బారినపడి ఆసుపత్రికి వెళ్లగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్‌గా నిర్ధారించడంతో అప్పులు చేసి వైద్యం తీసుకుంటున్న క్రమంలో ఆరోగ్యం మరింత క్షీణించి ఆసుపత్రిలో మృతి చెందాడు.లక్షల రూపాయలు ఖర్చు చేసినా నరేందర్ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి,నరేందర్ అంత్యక్రియలు బుధవారం భూపాలపల్లిలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా అందరికీ సమాన గౌరవం



ప్రజాపక్షం/గణపురం: ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రం లోని పూర్వపు నలంద ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి లుముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని కులమతాలకతీతంగా వారి మనోభావాలను గౌరవిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మైనార్టీలకు పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు అనంతరం పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఇంచార్జి మైనారిటీ సంక్షేమ అధికారి ఏ కుమారస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ మధురవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, పాస్టర్లు బల్గూరి సంపత్‌రావు, బల్గూరి సరస్వతి, బత్తుల రవీందర్ ఇంజపెల్లి ప్రభాకర్ పిలిప్, దావీదు, సంసోన్, అబ్రహం, రాజేష్, డేవిడ్ రాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్‌కు అవార్డు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం హన్మకొండలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్యను మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ గ్రామస్థులతో వెళ్లి కలవడం జరిగింది. శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే రాజయ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వెల్ది గ్రామ ఉప సర్పంచ్ బాలరాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్‌డైరెక్టర్ యాకస్వామిగౌడ్, గ్రామవార్డు సభ్యులు నాగరాజు, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం దిశగా రైతులకు ప్రోత్సాహం

ప్రజాపక్షం/రఘునాథపల్లి: సేంద్రీయ వ్యవసాయం వైపు శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించినపుడే వ్యవసాయం లాభ సాటిగా మారుతుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ పత్తిసాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీలు, బోనస్‌లు, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలతో ఏడాదిలో ఒక ఎకరానికి రూ.20వేల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయాధికారి పీవీ రమణ రెడ్డి, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాధవి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అధికారి శ్రీధర్, అధికారులు వసంత, సుగుణ, చందన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, నిడిగొండ సర్పంచ్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు విడుదలపై కృతజ్ఞతలు



ప్రజాపక్షం/భూపాలపల్లి : విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు ఎన్ఎస్‌యుఐ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్ మాట్లాడుతూ, గత పాలకులు విద్యపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ నుంచి మొదలుకొని స్కాలర్‌షిప్పు, హాస్టల్లో సౌకర్యాలు అన్ని మరిచిందని విమర్శించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకువచ్చింది. చదువులో అందరికీ సమానత్వం ఉండాలని లక్ష్యంతో ఈ పాఠశాలలు తీసుకువచ్చింది అన్నారు. అంతేకాకుండా మొన్నటికి మొన్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ని కలిసి విద్య కోసం అధిక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మన ఊరు మనబడి అనే పేరుతో నిధులు కేటాయించి ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో పాఠశాలలను దినదినం అభివృద్ధి చేస్తుందన్నారు. పోతర్ల ప్రేమ్ కుమార్, వినోద్, విజయభాస్కర్, సాత్విక్, రాజేందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించాలి

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: గొర్రెలు,మేకల పెంపకం దారులు సీజనల్ గా వచ్చే వ్యాధులను గుర్తించి వెటర్నరీ డాక్టర్లను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిట్టపల్లి సర్పంచ్ చింతల శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. మంగళవారం సిద్ధిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గొర్రెలు,మేకలకు అధికారులతో కలిసి ఆయన నట్టల మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులను బట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,డాక్టర్ సలహాలు,సూచనలు పాటించాలని తెలిపారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్‌ను గ్రామ రైతులు శాలువాతో సన్మానించారు. ఉపసర్పంచ్ మమత కిషన్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడి బోధనలు ఆదర్శం

ప్రజాపక్షం/హనుమకొండ : మహాత్మ బసవేశ్వరుడి బొదనలు సమాజానికి ఆదర్శం కావాలని హనుమకొండ జిల్లా వీరశైవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పి. వీరసోమయ్య అన్నారు.. సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో వీరశైవ యువజన, మహిళా విభాగాలకు ఎన్నికలు నిర్వహించారు. సంఘం జిల్లా నాయకులు గుండవరపు విధుమౌళి,ఉప్పు భాస్కర్ రావు,శైలేష్, పర్యవేక్షణ లో జరిగిన ఈ ఎన్నికల్లో యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఉప్పు శివకుమార్ (సునీల్ )వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉప్పు ఆశిష్, ఉపాధ్యక్షులుగా రాకేష్, టి. ధనుష్,ప్రధాన కార్యదర్శిగా కొలగాని సాయి, కోశాధికారిగా రాచర్ల సాయి,సంయుక్త కార్యదర్శులుగా వి. ఉదయకుమార్, మనోజ్,ప్రచార కార్యదర్శిగా వి. మల్లికార్జున్,కార్యవర్గ సభ్యులుగా డి. రాకేష్,పున్నంచందర్,వంశీ,శ్రవణ్, శ్రీకర్ లు ఎన్నికయ్యారు.అలాగే మహిళా కమిటీ అధ్యక్షురాలిగా బాణాల శ్రీగౌరి,ఉపాధ్యక్షులుగా కొలగాని శోభ, వి. సమత,ప్రధాన కార్యదర్శిగా సాయం ఉష,కోశాధికారిగా ఉప్పు సాధన,ప్రచార కార్యదర్శిగా ఉప్పు రజిత,సంయుక్త కార్యదర్శిగా దుర్గం అనిత,కార్యవర్గ సభ్యులుగా శ్రీలత, భాగ్యలక్ష్మి ,లావణ్య,పి. నిర్మల, సుహాసిని,క్రిష్ణవేణి,లు ఎన్నికయ్యారు.

## వీధిలైట్ల కోసం రూ.10వేల చెక్కు



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని చెన్నూరు గ్రామంలో వీఆర్ ట్రస్ట్ చైర్మన్ మొలుగూరి ఉమారాణి యాకయ్యలు గ్రామాభివృద్ధి పట్ల తమ సేవాభావాన్ని చాటారు. వీధిలైట్ల ఏర్పాటు కోసం రూ.10వేల చెక్కును నూతనంగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ ట్రస్ట్ లక్ష్యమని, మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా వీధిలైట్ల ఏర్పాటు ఎంతో అవసరమని చెప్పారు. భవిష్యత్తులో కూడా చెన్నూరు గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు వీఆర్ ట్రస్ట్ సిద్ధంగా ఉంటుందన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాపక్షం/ తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రాగి తిరుమలాచారి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దం సునీతా వీరారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు రమేష్, పాక యాకయ్య, మార్క శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు రాగి రాంబాబు తదితరులు ఉన్నారు.

## నేడు అర్చక ఉద్యోగుల సదస్సు

ప్రజాపక్షం/పాలకుర్తి: నేడు నల్గొండలో జరిగే ఉమ్మడి నల్గొండ అర్చక ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ దేవాలయంలో అర్చక ఉద్యోగులు కానీ వేతన చెల్లింపులలో నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. అర్చక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఒకే శాఖ ఒకే వేతన విధానం ఉండాలన్నారు. అర్చకుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

## ఎస్సీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



ప్రజాపక్షం/తొర్రూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్సీ, ఎస్సీ ఉప కులాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను తొర్రూరు మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మంద యాకమల్లు మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో నూతన గ్రామ సర్పంచ్‌లుగా ఎన్నికైన సర్పంచ్‌లు బంగారు రమేష్, వినంపల్లి కవిత బాలకృష్ణ, యనమల సావిత్రి శ్రీనివాస్, నకిరకంటి మాధవి సంపత్, ధర్మారపు మహేందర్, బందు శ్రీనివాస్, ఈనెపల్లి భద్రమ్మలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, రమేష్ మాదిగ, శ్రీనాథ్, వినీత్, జీవన్, బిర్రు, పరమేష్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్లచెరువులో అనుమానాస్పద మృతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామంలోని చెరువులో శవమై తేలిన విషాదకర ఘటన మండల పరిధి లోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు, బాధితులు తెలిపిన వివరాల ప్రారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల అంజయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం ఆగా కుమార్తె మౌనికను ఇచ్చి రాయెల్లి గ్రామానికి బూరుగడ్డ స్వామితో వివాహం చేయగా మౌనిక దంపతులిద్దరు తిమ్మాపూర్‌లోనే నివాసం ఉంటున్నాడు. మృతుడు స్వామి బోర్పట్ల అరబిందో కంపెనీలో ఫైరింజన్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం ఉదయం గ్రామ శివారులోని నేరెళ్లకుంట చెరువులో పడి అనుమానస్పద స్థితిలో శవమై తేలాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు చెరువువద్దకు చేరుకొని శవాన్ని ఒడ్డుకు చేర్చి పోలీసులకు సమాచారం అందించడంతో వివరాలు సేకరించి శవాన్ని పోస్టు మార్ధం నిమిత్తం నర్సాపూర్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## 11న వరంగల్‌లో సింహగర్జన సభ

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** జనవరి 11న వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన సంహగర్జన సభను విజయవంతం చేయాలని ఓసీ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ఓ సి జె ఏ సి అధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని వైశ్యభవన్‌లో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో జే ఏ సి నాయకులు మాట్లాడుతూ ఓసి హక్కుల సాధన కోసం పోరాడుదామని కేంద్ర ప్రభుత్వం ఓ సిల్లో ఉన్న పేదల కోసం ఏర్పాటు చేసి ఓ సి ఇ డ భ్యూలు ఎస్ జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో చట్ట బద్ధత కొసం కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండట ఛేశారు. ఇ డభ్యూలు ఎస్ జిఓను అమలు చేసి దానికి కేవలం ఏడాది పాటు కాలం నిబందనలు చేయడం అందులో ఓ సి లకు 8లక్షల నుండి 10 లక్షలు నిబందనలు పెట్టడం సరికాదరి అన్నారు. ఓ సి ల్లో ఉన్న రెడ్డి, వైశ్యలు, వెలమ, ఓసి మైనార్టిలు, తో కలిసి 63శాతం మంది ఉన్న 90మార్కులు వస్తే లేదు . ఓ సి ల్లో ఎంతో మంది పేదలు ఉన్న వారికి ప్రభుత్వ పథకాల్లో సరైన న్యాయం జరగడం లేదనివాటిసాధనకోసం ఓసిలు అందరం ఐఖ్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సింహగర్జన సభ పోస్టర్‌ను విడుదల చేశారు.

## సురభి ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ శివారులోని సురభి మెడికల్ కళాశాలలోని అనుబంధ ఆసుపత్రిలో కొయ్యాడ వెంకటనర్సయ్య(74)కు ఆరోగ్యశ్రీలో భాగంగా సోమవారం డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో ఓ అరుదైన శాస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీప్తిరావు మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ మండలం చిలుకూర్ గ్రామానికి చెందిన నిరుపేద అయిన వెంకటనర్సయ్య చికిత్స నిమిత్తం సుపభి ఆసుపత్రికి రాగా గుండె రిదిమ్ లోపాలతో బాధపడుతున్న పేషంట్‌కు అత్యాధునిక చికిత్స ఎలక్ట్రో ఫిజాయాలజీ స్టడీ,రెడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ చికిత్సను కార్డియాలజీ డాక్టర్ వంశీ బృందం నేతృత్వంలో అపరేషన్ మిజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. సురభి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ఆరోగ్యశ్రీలో ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ యుగేందర్, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# అనుమతుల్లేకుండా ఇసుక అక్రమ రవాణా

**ప్రజాపక్షం/మెదక్ :** అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ మండలం సంగాయిగూడ తండా,హల్దీ వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు వేసి ,వాగులో క్వారీ ఏర్పాటు చేసుకొని 45 రోజులుగా అక్రమంగా ఇసుకను జహీరాబాద్, బీదర్, హైదరాబాద్ తరలిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి లు మండిపడ్డారు. హల్ది వాగు వద్దకు వెళ్లిఇసుక తరలింపు ప్రాంతాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి, మండల నాయకులు హల్ది వాగు నుండి చేస్తున్న అక్రమ ఇసుక రవాణాను మంగళవారం పరిశీలించారు. అనంతరం హల్ది వాగు వద్ద నిరసన వ్యక్తం చేశారు. పద్మా దేవేందర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గత నెల 45 రోజులుగా ఇసుక దొంగ రవాణా జరుగుతోందని ఇక్కడున్న అధికారులు, పోలీసులు,శాసనసభ్యులు,కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. ఇక్కడి ఇసుకను హైదరాబాద్, బీదర్‌కి తరలిస్తున్నారని, రాత్రికి రాత్రి పెద్ద పెద్ద హిటాచిలు పెట్టి, వేల టిప్పర్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పంటలకు నీళ్ల నిలవకపోతే పంటలకు, రైతులకు నష్టం జరుగుతుంది అనే సోయి లేకుండా అనేక వేల టిప్పర్లలో హైదరాబాద్ నగరానికి ఇసుక తరలించడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ లావణ్యరెడ్డి, మండల అధ్యక్షులు అంజగౌడ్ ఉన్నారు.

# కొత్త దుస్తులు పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** బిఆర్ఎస్ సర్కార్ అన్ని మతాల వారిని సమాన దృష్టితో చూసి..దసరా,రంజాన్, క్రిస్మస్ పండుగలకు పేదలకు దుస్తులు పంపిణీ చేసిందని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్స్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పండుగలకు పేదలకు దుస్తులు పంపిణీ చేయటంపై ఆలోచించాలని సూచించారు. మంగళవారం పట్టణంలోని కొండభూదేవిగార్డెన్‌లో ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండగ సంబురాల్లో చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు పండుగ పూట కొత్త బట్టలు పంపిణి చేయటంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందన్నారు. జిల్లా ఆర్టీఏ సభ్యుడు సూర్యవర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తుందన్నారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందించి ప్రజల కోరిక నేరవేర్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇం టికి సంక్షేమ పథకం అందించిందన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌వెంకటస్వామిలు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపాలని తనకు చెప్పారన్నా రు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా కృషిచేస్తామన్నారు. ఆనంతరం క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కెక్ కట్‌చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, నాయకులు మొయిజ్. కాంగ్రెస్ నాయకులు సోప్పదండి చంద్రశేకర్, మంద పాండు, సత్యనందం, తహశీల్దార్ హరికిరణ్, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న జాతీయ రైతు దినోత్సవం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** సిద్దిపేటలోని స్పైస్ వరల్డ్ పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబోలు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మనం తినే ప్రతి మెతుకు వెనుక రైతు పడే కష్టం తెలుసుకోవాలన్నారు.పగలు,రాత్రి శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతు కష్టం గురించి విద్యార్థులు నృత్యాలతో అవగాహన కల్పించారు. ఎర్రబోలు రాజిరెడ్డి, రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# ఆత్మరక్షణ కోసం కరాటే అవసరం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సత్యయ్య అన్నారు. అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేణుక రెడ్డి సౌజన్యం తో ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గం విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నాడు, కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకులుగా జాతీయ కరాటే ఛాంపియన్ బాగయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు చదువుతోపాటు ఆత్మ రక్షణ కొరకు, జీవితంలో తనను తాను సంరక్షించుకొని ధైర్యం పొందే విధంగా తయారు చేయాలని సంకల్పంతో కరాటే శిక్షణ ముక్యంగా విద్యార్థినిల కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వారం లో ప్రతి బుధవారం, శనివారం, లలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ కి శిక్షకులు బాగయ్య కి, తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తుకారం, శ్యామ్ రావు, రవికుమార్, రవీందర్, నరసింహారెడ్డి, శివకుమార్,శంకర్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు లు పాల్గొన్నారు.

## వంద శాతం గ్రౌండింగ్ లక్ష్యం

### మెదక్ జిల్లా హౌసింగ్ పిడి మాణిక్యం

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మెదక్ జిల్లాలో వివిధ దశల్లో ఉన్న509మందిలబ్ధిదారులఇళ్లకు వారం రోజులుల్లో 6.46 కోట్ల రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ అయినట్లు మెదక్ జిల్లా హౌసింగ్ పీడీ మాణిక్యం మంగళవారం ప్రకటనలో తెలిపారు. 4,529 మంది లబ్ది దారులకు ఇప్పటికే సుమారుగా 90 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. మెదక్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై హౌసింగ్ పీడీ మాణిక్యం మాట్లాడుతూ, గూడు లేని నిరుపేదలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులు నాణ్యత తో నిర్మిం చుకోవా లన్నారు. వివిధ దశలలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లోవందశాతంత్వరగా పూర్తయ్య దిశగా ముందుకు పోతున్నామని పిడీ వివరించారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా శ్వేతకిరణ్‌గౌడ్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ముత్తాయికోట సర్పంచ్ గుండారం శ్వేత కిరణ్ గౌడ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గోపాల్ నాయక్, సెక్రెటరీగా గుడాల పోశెట్టి ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండలంలోని సర్పంచులు, సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావులకు సర్పంచ్ శ్వేత కిరణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, పరుశురాం గౌడ్, మహేందర్ రెడ్డి, సిరిమల్లె శ్రీనివాస్, వినోద్, వంశీ, లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

## వాకిటి లక్ష్మారెడ్డి సేవలు గొప్పవి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** దివంగత లక్ష్మారెడ్డి 63వ జయంతి సందరగా మంగళవారం గోమారంలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. చంద్రాగౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప నాయకుడు లక్ష్మారెడ్డి అని కొనియాడారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ ఎదిగిన నాయకుడు అని అన్నారు. లక్ష్మారెడ్డి ఆశయసాధనకు అందరం ముందుకు నడుద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యులు జిన్నారం మహిపాల్‌రెడ్డి, నాయకులు వాకిటి భిక్షపతిరెడ్డి, పల్లె జయరాములుగౌడ్, గంగిరెడ్డి నర్సింహారెడ్డి, సాకెత్‌గౌడ్, గడ్డం ముత్యంరెడ్డి, కుంట దేవేందర్, గంగిరెడ్డి నారాయణరెడ్డి, కాముని నవీన్, పల్లె వెంకటేశ్, చెవుటి రాము, గొరగంటి వీరేశ్, బేగరి స్వామి తదితరులు పాల్గొన్నారు.
గ్రామాభివృద్ధే మా లక్ష్యం

## స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్ మేజర్ గ్రామ పంచాయితీ అబివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 7వ వార్డు కాంగ్రెస్ సభ్యురాలు పుట్టపురి భాగ్యలక్ష్మి సంతోష్, 8వ వార్డు కాంగ్రెస్ సభ్యులు రొడ్డ మమత రాజు సొంత నిధులతో వార్డులో పనికిరాని చెట్లను జేసీబీతో తొలగించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సభ్యులుగా గెలవానే తన సొంత నిధులతో వార్డులో చెట్ల తొలగింపు చేయడం సంతోషకరమన్నారు. మాజీ ఎంపీటీసీ రజిత యాకయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సారంగం, నాయకులు రాజు, మధుబాబు, సారంగం, నరేష్, కాల్వ సారంగం, రాజు, కృష్ణంరాజ్ పాల్గొన్నారు.

## వినియోగదారుల దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మంగళవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు అధ్యక్షతన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములు మాట్లాడారు.

# యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి కారణం ఎమ్మెల్యే కాదా..?

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణ జరిగితేనే రాజకీయాల్లో కొనసాగుతా అనడం విడ్డూరంగా ఉందని, యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే కారణం కాదా అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రశ్నించారు. జగిత్యాల మున్సిపల్ యావర్ రోడ్డును 100 ఫీట్ల విస్తరణ చేయాలని తీర్మానం చేస్తే, కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తాదో అని ఏడాదిన్నర నివేదిక తొక్కి పెట్టి, ఎన్నికల్లో లబ్ది కోసం యావర్ రోడ్డు విస్తరణ తెరపైకి తెచ్చారు అని మాజీ మంత్రి అన్నారు. 100 ఫీట్ల విస్తరణ చేయాలని ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను టౌన్ ప్లానింగ్ 2017 జూన్ లో ప్రభుత్వానికి సమర్పించారు అని జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరాలు జాప్యం చేశారు అని 2021 జూన్ 14న 100 ఫీట్ల కోసం జిఓ 94 ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని మాజీ మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన రెండేళ్ల తర్వాత 2023 ఆగస్టు లో టీడిఆర్ తెర పైకి తీసుకువచ్చారని పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు వవిస్తరణ చేయలేదు అని ప్రశ్నించారు. యావర్ రోడ్డు విస్తరణ చేపట్టడం మీ బాధ్యత కాదా.. అని జగిత్యాల ఎమ్మెల్యే మాజీ మంత్రి నిలదీశారు.

**పెట్రోల్ బంక్ పేరిట ఆక్రమణ చేసి నిర్మించిన భవనాలు తక్షణమే తొలగించాలి :** మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు,ఆక్రమణలు తొలగించాలని అధికాలకు లేఖా రాస్తే ప్రజలకు ఇచ్చే నోటీస్ లో కూడా నా పేరు పెట్టారు అని అయినా ఆక్రమణలుమాత్రం తొలగించలేదనిమాజీమంత్రి అన్నారు. పెట్రోల్ బంక్ ఆక్రమణలు తొలగించడం శాసన సభ్యుడికి సంబందం లేదా...? ఆక్రమణలు తొలగించాల్సిన బాధ్యత లేదా..? మాజీ మంత్రి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు .కొత్త బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఆక్రమణలకు కోర్టు చట్టబద్ధత కల్పించ లేదు. మున్సిపల్ చర్యలు చేపట్టాలి అని పేర్కొంది. కిబాల ఒరిజినల్ డాక్యుమెంట్ సమర్పించకపోవడంతో ఎటువంటి టైటిల్ లేదు అని కోర్టు స్పష్టంగా పేర్కొందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉంది కాబట్టే.. కండువా కప్పుకొని మాట్లాడుతున్న మాజీ మంత్రి : జగిత్యాలలో వాణిజ్య సముదాయాలు నిర్మించడంతో మున్సిపల్ కు ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూరుతుంది. ఎమ్మెల్యేగా ముందుగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన భవనాలు అక్రమ నిర్మాణాలు తొలగించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పుప్పాల అశోక్, బండ శంకర్, సర్పంచులు శీలం సురేందర్, నల్ల కవిత స్వామి రెడ్డి, జగిత్యాల నియోజకవర్గ, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్రణ : అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఇన్‌చార్జి కలెక్టర్ అగ్రవాల్ మాట్లాడుతూ, డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అటవీ శాఖ అధికారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేస్తాం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గ్రామపంచాయితీలకు నిధులు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని మండలంతో పాటుగా వీర్నపల్లి,గంబీరావుపేట సర్కిల్ గ్రామపంచాయితీలకు అద్యక్షులు దొమ్మటనర్సయ్య విలేకరుల ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు.చిన్నపంచాయితీలకు 20లక్షలు,మేజర్ పంచాయితీలకు నలభై లక్షలు మంజూరికై కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో సద్దిల క్మ్మారెడ్డి,మెండెశ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు. నియోజకవర్గం నుండి సీఎం దగ్గర మార్చి బడ్జెట్ 15కోట్ల నుండి నిధులు కోరతామని నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహెందర్‌రెడ్డి ప్రయత్నం చేస్తారని హామినిచ్చారని పేర్కొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి

## ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవలు అందిస్తున్నామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలు చేసి రోగుల ప్రాణాలు కాపాడుతూ, వారికి ఆర్థిక భారం జరగకుండా వైద్యం అందిస్తున్నామని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లాలో వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల మహిళలకు గత కొంత కాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్ లో 14 mm స్టోన్ తో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగిందనీ, ఇది వరకే ఆమెకు 4 పెద్ద ఆపరేషన్లు జరిగాయనీ, దీని వల్ల చేయబోయే ఆపరేషన్ క్లిష్ట తరంగ ఉంటుందనీ,సదరు పేషెంట్ కి అన్ని జాగ్రత్తలు తీసుకొని డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ



ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, ఈ సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ భవాని లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయనీ, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు హాజరైవేడుకల్లో భాగంగా జి.ఎం.కార్యాలయంలో రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేశారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూసింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి ఫాంటింగ్, జే.రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బి.వి. సత్య నారాయణ, మురళి కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేశ్వరి, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాలనాయకులు,ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# ‘ఆశా’ల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం / చందుర్తి :** ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల ఆశా కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరసన తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత రాష్ట ప్రభుత్వం పనికి తగిన వేతనం ఇవ్వకుండా ఆ శా కార్యకర్తలను మోసం చేస్తోందని ఆ శా కార్యకర్తల మండల అధ్యక్షురాలు చిర్రం గా యత్రి అన్నారు. ఆశా కార్యకర్తలు గడ్డం జ్యోతి, మమత ,పొన్నంరేణుక,అరుణ,లక్ష్మి ,సుజాతపాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే వన్ డే కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రోజున ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు మట్టిలోంచి పంటను ఎలా తీస్తారో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియజేయడానికి కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.అక్కడ విద్యార్థులు వరి నాట్లు ఎలా వేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులను ప్రశ్నిస్తూ వ్యవసాయ పనులు ఏ విధంగా సాగుతాయి, నాట్లు వేసే సరైన సమయం ఏమిటి, నారు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు ఉన్న వివిధ దశలు, ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అనేక విషయాలను వివరంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలాగే అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి :ఇన్‌చార్జి కలెక్టర్ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.

# గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయని రాచర్లబొప్పాపూర్ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.పోటీపరిక్షలకు అన్ని రకముల పుస్తకాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి,చంద్రారెడ్డి వార్డుసభ్యులున్నారు.

# ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆదివాసీల మహాధర్నా

**ప్రజాపక్షం/ఆదిలాబాద్/నిర్మల్ :** కొమురం భీమ్ కాలనీకి చెందిన ఆదివాసీలను కులం పేరుతో దూషిస్తూ, చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులైన కళ్లెం భుమారెడ్డి, తిప్ప నారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్, మరో ప్రముఖ న్యాయవాది గత కొంతకాలంగా ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వీరు రాత్రి సమయాల్లో కార్లలో వచ్చి,కాలనీలోని స్త్రీ పురుషులను అసభ్య పదజాలంతో దూషిస్తూ,గుడిసెలు ఖాళీ చేయాలని, లేదంటే ప్రాణాలతో ఉంచబోమని బెదిరిస్తున్నాట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలోనే ఈ విషయమై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసినప్పటికీ,నిందితులు మళ్లీ అదే తరహాలో రెచ్చిపోతున్నారని వారు మండిపడ్డారు.నిందితులపై 302 సెక్షన్ తో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,వారు కబ్జా చేసిన ప్రభుత్వ భూములను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు.ఆదివాసీలు నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని,అలాగే కాలనీలో




విద్యుత్, తాగునీరు, రోడ్లు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్,జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాది రావు,ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళా సంఘం నాయకురాళ్లు గోడం రేణుక, ఉయిక ఇందిర, విద్యార్థి సంఘం నాయకులు పేందర్ సంతోష్,సలాం వరుణ్, కనక గణేష్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు దర్శనాల మల్లేష్(సిపిఎం), సిర్గా దేవిందార్(సిపిఐ), గద్దల సంకర్(బిఎస్పీ), మడావి గణేష్(పిడిఎస్‌యు), స్థానిక సర్పంచ్‌లు, ఆదివాసి పటేళ్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసను వ్యక్తం చేశారు.